

# "...?!"

సుభాషిణి

ఆది ఐదు గదులున్న పూరి పాక...కాదు.. కాదు . మునిసిపాలిటీ ఎలిమెంటరీ స్కూలు.

వేయి కాకులు చెవి దగ్గర ఒక్క పెట్టున 'కావు' మంటూ గోలపెడుతుంటే ఎలావుంటుంది? అలాటి గోల"కి గోల" తీసిపోనిగోల.

దూరంగా చూస్తున్న వాళ్ళ కనిపిస్తుంది నిజంగా తల్లి దండ్రులు పిల్లలను చదువుకోసం పంపేరా.. లేక ఇంట్లో వీళ్ళ బాధ భరించలేక పశువుల పాక లోనికి తోలినట్లు ఈ పూరిపాకలోనికి తరిమారా అని..

పిల్లలగోల తారాస్థాయి నందుకొంది..

"జవహర్‌లాల్ నెహ్రూ..."

"తూర్పున బంగాళాఖాతం..."

"మహాత్మాగాంధీ పూర్తిపేరు మోహనదాస్ కరంచంద్‌గాంధి.."

"ఎ. బి. సి..."

"సి. ఏ. టి. క్యాట్"

"రెండేడ్లు పధ్నాలుగు.."

ప్రక్క ఇంటివారికి సంవత్సరం మొదలుపెట్టిన దగ్గర్నుంచి ఏప్రిల్ నెల మొదటివరకు వినిపించే నినాదాలివి.

"నాలుగయిదు లిరవై..." గొర్రె తోకలా పెరగని ఈమాటలను గత పది నెలల్నుంచి పదేపదేగా వల్లిస్తున్న రెండవక్లాస్ టీచర్ సుగుణమ్మ పాఠాన్ని మధ్యలో ఆపి జవహర్‌లాల్ నెహ్రూ అనే మొదటి పాఠం చివరి నెలలో కూడా చెబుతున్న హెడ్ మిస్ట్రెస్ విశాలాక్షమ్మ నుద్దేశించిఅంది."మనుషులు మారాలి సినిమా చూశారూ..."

ఏం... సినిమాలే సుగుణమ్మ... డబ్బులిచ్చి కూడా ఏడ్చి వచ్చాం... అదేం విడ్డూరమోకాని మా ప్రక్కకూర్చున్న ఆడవాళ్ళందరూ సినిమా మొదలుపెట్టిన దగ్గర్నుంచి జనగణ వరకు చీదిందే చీదింది ఆ ముక్కు... అటు సినిమా చూడటం మాని ఈసినిమా చూడటం హాస్యాస్పదంగా వుందనుకో...

సి. ఏ. టి. క్యాట్ చెబుతున్న రాఘవమ్మ అందుకొంది... ఇంతకీ మీరు డబ్బులిచ్చింది ఆ సినిమా చూడాలి క్కాదన్నమాట.

ఆమాటల్లో ఎత్తిపొడుపు స్ఫురించినా మెదలక వుండిపోయింది. ఇప్పటికి రెండుమూడుసార్లు కోల్డ్‌వార్ జరిగింది విశాలాక్షికి రాఘవమ్మకు మధ్య... మొన్న సంక్రాంతి మామూలుగురించి.

నాలుగో క్లాసు చెప్పడంమాని సుశీలమ్మ, ఒకటోక్లాసు చెబుతున్న వెంకటలక్ష్మికూడా చేరారు కబుర్లకు.

"ఇంతకీ జీతాలవిషయం ఏం తేలింది? మొన్న జీ. వో వచ్చిందట..."

ఏముంది స్ట్రైకు చేసిన ఆ ఐదురోజులు మినహాయించి మిగతా సొమ్ము మాత్రం ఇస్తారట.. ఖర్మ... నోటిదగ్గర కూడు... నలభై రూపాయల పైనే పోతుంది... ఈవెధవ స్ట్రైకువల్ల... వెధవ స్ట్రైకేమిటి, జీతాలు పెరిగితేను...

"నామొహం... రద్దైనయి. హైకోర్టులో రిట్ పెట్టి స్టే ఆర్డర్లోవున్న మాకేం వుపయోగం వుందమ్మ."

"ఇంతకూ ఆ విషయం ఏం తేలినట్టూ?"

"ఏం తేలుతుందిలేమ్మా! అప్పుడే తేలేదయితే హైకోర్టుదాకా పోనిచ్చేవారేమిటి? అయినా ఏదో స్టే ఆర్డర్ పుణ్యం అంటూ ఓ సంవత్సరంకాలం పాటు ఇలా వెళ్ళబుచ్చడం. పాఠాలు చెప్పినా, చెప్పకపోయినా మా పిల్లవాడికి పొట్ట పొడిస్తే అక్షరం ముక్క రాదని మొహమ్మీదచెప్పే నాధుడు లేడామె .... చేస్తుంది మున్సిపాలిటీ ఎలిమెంటరీ స్కూలు కావడం మూలాన పేరకొచ్చి వాళ్లవాంచి పనిజేయాల్సిన పనిలేదు."

"ఆలా మొహమ్మీద అడిగేవాళ్ళ కొంచెం హోంవర్కని, ఎక్కాలని, లెక్కలని, చెప్పామంటే వాళ్ళపీడా విరగడవుతుంది, మన కింత విశ్రాంతి కలుగుతుంది."

"సరేగాని ఇంతకీ ఆ స్ట్రైకు సమయంలో ఆపి వేసిన ఆ ఐదురోజుల తాలూకు డబ్బు ..."

"ఎవడికోసం యివ్వరు? యివ్వపోతే ఊరుకుంటారేమిటి! ఆ తెలంగాణా వాళ్ళు చేసినపుడు హాలోస్మి అని యివ్వగాలేంది, మనం చేయగానే పెద్ద నేరమయినట్టు ... ఆడలేనమ్మ మద్దెలపై బడి ఏడ్చిందట. దానబ్బడాల, కాజువల్ లీవ్‌గా ట్రీట్ చేయమని ఆర్డర్స్‌వచ్చాయిగా అందర్నీ అప్లైచేయమని. లీవ్ సాంక్షన్ అవుతుందో లేదో అన్న విషయం మీద జాప్యం జరగవచ్చు. కాని ఆ నలభై రూపాయలు యివ్వకపోతా రేవిటి మన తొందరగాని."

"బావుందండీ మీవరుస...అవసరానిక్కావాలి గాని వాళ్ళ యిష్టం వచ్చినపుడు ఇస్తాననడం సబబుగా వుండదు. ఎలా వుంటుంది? మనం వెనకాతల పొలం గిలం వున్న వాళ్ళయితే పరవాలేదు. ఒకవేళ వున్నా ఈ బడిపంతులమ్మల్లా వెలగబెట్టే వాళ్ళమా ఏమిటి?" సాగదీస్తూ అంది రాఘవమ్మ.

"జవహర్‌లాల్ నెహ్రూ ..."

"తూర్పున బంగాళాఖాతం ..."

"మహాత్మా గాంధీ పూర్తి పేరు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ."

"ఎ. బి. సి..."

సి. ఏ. టి క్యాట్. అనగా పిల్లి..."

"రెండెనిమిదుల పదహారు..."


పిల్లల స్వరాలగోలకు కప్పు ఎగిరిపడుతుందేమో అన్నంతగా వుంది.

అబ్బబ్బ...పాడు గోల చెవులు చిల్లులు పడుతున్నాయ్. చేతిలో బెత్తంతో మెల్లగాచదవమంటూ చిటక బాదుతుంది సుగుణమ్మ.

రాఘవమ్మ బెల్ శబ్దం విని తొంగి చూసింది. సైకిల్ మీదనుంచి అప్పుడే దిగిన వెంకన్న సైకిలో స్టైలుచేసిన పేపర్లిచ్చి సంతకం. చేయించుకొని వెళ్తుంటే.

సుగుణమ్మ సైగ చేసిం దేమిటన్నట్లు:

"ఏముందమ్మగారో...పదిహేనో తారీకల్లా



# హెరాల్డ్ విల్సన్ మెమోరియల్ కమిటీ

## బ్రిటిష్ విద్యార్థుల వ్యంగ్య కరపత్రం

[1964 నుంచి హెరాల్డ్ విల్సన్ బ్రిటిష్ ప్రధాని. మొదటిదఫా లేబర్ పార్టీకి పార్లమెంటులో బలం స్వల్పమే: కాని రెండోసారి బ్రిటిష్ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించారు. అయినప్పటికీ ప్రజలాశించిన సంక్షేమరాజ్యాన్ని స్థాపించడంలో విల్సన్ విఫలమయ్యాడు. యువతరంలో అసంతృప్తి ప్రబలింది.

18–21 యేళ్ళ మధ్య వయస్సున్న యువతరానికి విల్సన్ ప్రభుత్వం ఓటింగ్ హక్కు ఇచ్చింది. యువతరం తోడ్పాటుతో విజయం తప్పదని ఆశపడింది. కాని తద్విరుద్ధంగా ప్రస్తుత ఎన్నికల్లో లేబర్ పార్టీ ఓడిపోయింది. అందుకు కారణాలను అర్థం చేసుకోవాలంటే బ్రిటిష్ విద్యార్థి లోకంలో విస్తృత ప్రచారంలో వున్న దిగువ వ్యంగ్య కరపత్రాన్ని చదువండి : సం.]

"హెరాల్డ్ విల్సన్ మెమోరియల్ కమిటీ సభ్యులమైన మేము యాభై లక్షల నిధిని చేకూర్చాలనీ, పార్లమెంటు భవనాల ముందు హెరాల్డ్ విల్సన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించుకున్నాం.

ఐతే విగ్రహాన్ని వుంచేచోటును ఎంచుకోవటంలో మా కమిటీ సతమతమౌతున్నది. ఎన్నడూ అబద్ధమాడి ఎరుగని జార్జివాషింగ్టన్ విగ్రహం ప్రక్కన వుంచడం సరికాదనుకున్నాం: అలాగే ఎప్పుడూ నిజం చెప్పని లాయిడ్ జార్జ్ విగ్రహం దగ్గర వుంచడం సరికాదనుకున్నాం. ఏమంటే వాటి రెంటికీవున్న తేడాను హెరాల్డువిల్సన్ ఎన్నడూ గుర్తించివుండలేదు.

జాగ్రత్తగా పరిశీలించాక క్రిస్టఫర్ కొలంబస్ విగ్రహం దగ్గర దానిని ప్రతిష్ఠించడం సముచితంగా వుంటుందనుకున్నాం! ఏమంటే ఆయన ఎటటికి వెళ్ళారో తెలియకుండానే బయలుదేరాడు. చేరాక తానెచట వున్నాడో ఎరుగడు: ఎటనుండి తిరిగి వస్తున్నాడో ఆయనకు తెలియదు: అయితే అప్పుచేసిన డబ్బుతోనే ఆయన ఇవన్నీ చేశాడు.

ఐదువేల సంవత్సరాలనాడు ఇజ్రాయిల్ పిల్లలకు మోజెస్ ఇలా ఆదేశించాడు. "మీ పారలను పుచ్చుకొని గాడిదలపైన, ఒంటెలపైన బయలుదేరండి మిమ్మల్ని స్వర్ణభూమికి తీసుకు పోతాను" దాదాపు ఐదువేల సంవత్సరాల అనంతరం ఫ్రాంక్ కజిన్స్ "మీ పారలను వదిలివేయండి గాడిదలపై కూర్చోండి: చుట్టలను వెలిగించండి. ఇదే స్వర్ణభూమి!" అన్నాడు. ఇపుడు హెరాల్డ్ విల్సన్ మీ పారలను కాజేస్తున్నాడు: గాడిదలను తన్ను తున్నాడు: చుట్టలధర పెంచుతున్నాడు. స్వర్ణభూమిని ఆక్రమించుకున్నాడు.

అందుచేత పౌరులారా: పన్నులు చెల్లించాక మీలో ఎవరివద్దనైనా ధనం మిగిలి ఉంటే, మేము తలపెట్టిన విశిష్టమైన ప్రాజెక్టుకు ఉదారంగా విరాళాలివ్వండి. ★

---

స్కూళ్ళు మూసెయ్యమని జీ. వో..."

"బావుంది. వేలు ముద్రలు వేసే వాళ్ళు మంత్రులైతే విద్యా విధానం ఇలానే వుంటుంది. ఇవాళ పన్నెండవ తారీకు...ఇంకా రెండురోజుల్లో పరీక్షలు పెట్టి స్కూళ్ళు మూసివేయాలి...ఖర్మ..."

నాంతం చదివి శాంతంగా నిట్టూర్పుతూ అంది రాఘవమ్మ "మః...ఏంచేద్దామంటారు విశాలాక్షి గారూ..."

ముందు ఈ పెనవల్ని ఔట్ బెల్లని బయటకు పంపండి ఆ తరువాత మాట్లాడుకోవచ్చు.

మూడ్రోజుల్లో పరీక్ష పెట్టాలంటే కనీసం ఒక రోజు ముందయినా పిల్లలకు చెప్పకపోతే బావుంటుందా: ఫస్ట్ అసిస్టెంట్ రాఘవమ్మ సందేహం వెళ్ళబుచ్చింది. ఇంతకీ ఏవో లిస్ట్ వర్కింగ్ డేస్ చూపించాలనుకొంటాను. సుగుణమ్మ అనుమానాన్ని వెల్లడి చేసింది.

"అది ఏ ప్రైవేట్ స్కూళ్ళకో ... ఎయిడెడ్ స్కూళ్ళకో వర్తిస్తుంది. వాళ్ళలా చూపించకపోతే వాళ్ళకు గ్రాంటులుండవు. ఈ జీ. వో. పుణ్యమా అంటూ ప్రొద్దుటే రావలసిన పనిలేక తీరిగ్గా ఇంట్లో కూర్చుండి కళ్ళు మూసుకొని పండు వలచి నోటిదగ్గర పెట్టినట్టు చెబుతూంటే మినిమమ్ వర్కింగ్ డేస్' అని ఆలోచించడం ఎందుకు: ఎలాగూ ఒంటిపూట బళ్ళే కాబట్టి రేపట్నించి పరీక్షలని చెప్పేయండి. అదీ ఏదో సంవత్సరాంతంలో పరీక్షలుండాలన్న రూలుంది. గాబట్టి ఏదో మేంకూడా పరీక్షలు పెట్టామన్నట్లు...తూతూ మంత్రంగా పెడితే చాలు. దాన్ని దిద్ది మార్కులు లిస్టువేసి....అదంతా వేస్ట్ ... మనకు తోచినన్ని మార్కులు వేయడం...ఎవడన్నా నిలదీసి అడిగినపుడు మన దైర్యాలు మనకున్నాయి. అయినా అలా నిలదీసి అడిగేవాళ్ళను మచ్చిక చేసికొంటూ కొంత గడ్డి తినిపిస్తున్నాంకదా ... మన దగ్గర డబ్బు తిన్నాడంటే ... ఆ అధికారి మన ఎంగిలి కూడు తిన్న కుక్కలాటివాడు. మరి మన ఎంగిలి తిన్న కుక్క మనవెంట తోక ముడుచుకొని తిరగదూ..."

సరే పరీక్షల గొడవ అటుంచండి విశాలాక్షి గారూ... సాంప్రదాయం ప్రకారం కొంత మందిని తప్పించాలిగా పరీక్షల్లో.

"తూతూ మంత్రంలా పెట్టే పరీక్షల్లో మనకు మొద్దువెధవలనుకున్న వాళ్ళను నలుగురయిదుగురిని నిలిపివేయడమే. ఎందుకంటే క్లాసులో అందరూ పాసయ్యారంటే ఎవరికయినా అనుమానం వేయక తప్పదుమరి. అయినా ఈ సంవత్సరం రాఘవమ్మ క్లాసులో సంఖ్య ఎక్కువ. పాసయినవాడు తలా రెండు రూపాయలు ఎప్పటిలా యిచ్చినా జరీ అంచు చీర కొనుక్కోవచ్చు.'

"నా క్లాసులో వున్న ముగ్గురు మొద్దు వెధవల్లో ఒకడు ప్లీడర్ గుమస్తా కొడుకు. వాణ్ణితప్పించేమా వాళ్ళనాన్న ఒంటికాలిమీద లేస్తాడు. రెండోవాడు పోలీస్ కానిస్టేబుల్ కొడుకు, మూడోవాడు మాకు వెచ్చాలిచ్చే శెట్టి కొడుకు, వాడికొడుకును పాస్ చేస్తానన్నవాడు ఐదురూపాయిల అరవై రెండుపైసల కరుకిచ్చాడు. ఎవర్ని తప్పించినా తంటానే ఎలామరి:"

మరీ చిన్నదానిలా ప్రవర్తిస్తున్నావు...మనం పరీక్షల్లో ఎవన్ని తప్పించినా వాళ్ళవల్ల మనకు తంటా రాని వాళ్ళనే...అంటే నోట్లో నాలుక లేనివాళ్ళను ఈ విషయాల్లో వుపయోగించు కోవాలి. పోలీస్ కానిస్టేబుల్, ప్లీడర్ గుమస్తా, శెట్టి ఎప్పుడో ఒక రోజు మనకవసరం. అప్పుడు మనం చెప్పేపని చేయాలంటే వాళ్ళను మంచి చేసికోవద్దు.

విశాలాక్షి విచిత్రంగా మాట్లాడుతూంటే విస్మయంతో చూసింది రాఘవమ్మ.

"టీచరుగారూ.."

తోటపనిలో నిమగ్నురాలయిన రాఘవమ్మ తలెత్తి చూసింది.

ఎదురుగా.. రిక్షాసోములు కొడుకు రాములు..

చేతులు చిరిగి పోయిన చొక్కా....

మాసిపోయిన నల్లనిక్కరు..

అసహ్యంగా పెరిగిన తైలసంస్కారంలేని రాగిజుత్తు..

మొఖంమీద చెమటబిందువులు రెట్టించివున్నాయి.

"నేను పాసయ్యానా టీచరుగారూ:"

తను ఏంచెప్పగలదు: నోట్లో నాలుకలేని రాముల్ని క్లాసులో తెలివిగా శ్రద్ధతో ఎప్పుడూ నూతన విషయాలను తెలిసికోవాలనే జిజ్ఞాసను వ్యక్తంచేసే చూపులలో వుండే రాముల్ని ఈ సంవత్సరం తప్పించానని . మౌనంగావుండిపోయింది.

సూటిగా కళ్ళల్లోకి చూడలేక పోయింది.

ఇదిగో టీచరుగారూ రెండురూపాయలు.. మా నాన్నవస్తే...డబ్బులు తెచ్చేనని చెప్పకండి... ప్రాధేయపడుతూ అర్థిస్తూంటే.

స్థాణువులా నిలబడి పోయింది. కొంచెం నేవటికి తేరుకొని రాముల్ని అడిగింది.

"ఎందుకు.ఏమిటిది"

పోలీసు వెంకటస్వామి కొడుకు చెప్పిండు రెండ్రూపాయిలిత్తే పాసుచేత్తారని .. అందుకని మా అయ్యకు తెలియకుండా నాను రెండ్రూపాయిలు తీసినా.. మా అయ్యకు చెప్పకండి.. టీచర్.. నన్ను సంపేత్తాడు..ఏడుస్తూ పారిపోతున్న రాముణ్నిచూసి అప్రతిభురాలయి పోయింది రాఘవమ్మ. పిలిచి చేతిలో రెండ్రూపాయిలు పెడ్తుంటే అవ్యక్తానుభూతి పొందిందావిడ మనసు.

"ఏమిటీ.. ప్లీడర్ గుమస్తాకొడుకు హరి. కానిస్టేబుల్ కొడుకు రామారావు. శెట్టి కొడుకు సింహాచలం... వీరంతా ఈ సంవత్సరం తప్పారా... చచ్చారా బాబూ... స్కూలుమీద ఈ సంగతి తెలిస్తే దాడిచేయరూ..." ఫైనల్ లిస్ట్ యిస్తున్న రాఘవమ్మ వైపు విస్మయంతో చూస్తుంటే అన్నిటికీ నేను సమాధానం చెపుతానన్నట్లు ఆనందంగా నవ్వింది రాఘవమ్మ.

★